86) బౌళి

ప॥ ఎంత బాపనా సోద మింత గలదా । అంతయు నీమహిమే హరిభట్లూ ॥

చ॥ సూరిభ ట్లొకవంక చొరనిచోట్ల చొచ్చి । వారబియ్య మెత్తి యెత్తి వడదాకి ।
నీరువట్టుగొని భూమి నీళ్ళెల్లా వారవట్టీ । కేరికేరి నగవయ్య కృష్ణభట్లూ ॥

చ॥ దేవరొజ్ఝ లొకవంక దిక్కులలో బొలగూడు । దీవెనతో నారగించి తీపుమరిగి ।
యీవల బెట్టినవారి కేమైనా నొసగీని । వేవేలుమాయలవిష్ణుభట్లూ ॥

చ॥ సోమయాజు లొకవంక సొరిది సురలకెల్లా- । నామనతో విందువెట్టీ ననుదినము ।
హోమపువిప్రులసొమ్ము లొడిసి తా బుచ్చుకొనీ । వేమరు శ్రీవేంకటాద్రివెన్నుభట్లూ ॥